# చీటిలో చీటి.

శిష్టా సోమసుందరం.

సాయంకాలము అయిదుగంటలు అయినది. కాలేజీనుంచి, నేను, నామిత్రుడు మోహన్ కలసి చెరోసైకిలుమీద వస్తున్నాం, అప్పుడే Madras Mail వచ్చినది. రోడ్డుఅంతా జట్కాలతోను, రిక్షాలతోను, కారులతోను, కిలకిలలాడుతూయున్నది. కానిజనసమర్దం ఎక్కువ అగుటచే మేము సైకిలు దిగినడపించుకొని వెళ్లవలసివచ్చెను. యింతలో నామిత్రుడగు మోహన్ తనసైకిలుఆపి "బలేముక్కరా" అన్నాడు. అంటే మాపక్కనుంచే జట్కా వెళ్లిపోవడంవల్ల వాడి కాలిమీదనుంచి కాని చక్రంవెళ్లిపోయిందేమో అని, నేను వాడిపాదంవైపు చూస్తూ, ఏంరా, ముక్కూడిపోయిందంటావే! దెబ్బతగల్లేదే, అనిఅడిగితే ఫకాలుననవ్వి. "చూడు — చూడు" అని ఆజట్కావైపు చూపించెను. యింకమేము అక్కడనిలబడలేక వెంటనే కాళ్ళకు బుద్ధిచెప్పి జట్కాను వెంబడించేం. కొంచందూరములో జట్కా వెనకాతలే ఏదో సంభాషించుకొంటూ వెళ్తూ చూసేము. చూసేటప్పటికల్లా, మాకళ్లు మిరిగిపోయాయి. దేవలోకంలోనున్న అప్సరసలలో నొకర్తెమో అని మామనస్సుకు తట్టింది. ఆమెది ఏఊరో, ఎక్కడనుంచివస్తోందో, ఎక్కడకు వెళ్ళుతుందో, యోగక్షేమం చేయుటకు మాలాగే అరిమలో ఒక మొగపురుగుడుంది. అందుచేత యేమిచేయుటకు తోచక మేమిద్దరము విడిపోయి ఎవరియిళ్ళకు వాళ్ళం వెళ్ళిపోయేం. కాని నాకుమాత్రం ఏలాగయినా ఆముక్కను నావలలోవడేసుకుందామని ఉండేది.

ఆమర్నాడు నేను నాస్నేహితుడు యథావిధిగా మరలకలసుకొని కాలేజీకిపోయేం. కాలేజీకి వెళ్ళేవరకు యిదియేసంభాషణ. కాని ఆపిల్ల జాడయేమియు తెలియలేదు. నేనుక్లాసుకి ఏలా వెళ్ళివస్తున్నానో నాకేతెలియదు. కాలేజీలో ఏగంటలో Lecture అగుచున్నదో అంతకన్న తెలియుటలేదు. మనపెద్దవాళ్ళు చెప్పేమాటలు ఎంతమాత్రము త్రోసివేయరాదు. "మనిషిఒకచోట మనస్సుఒకచోట ఉంటేపనులు నెరవేరవు." అనిచెప్పుతూ ఉండడంకద్దు. యిప్పుడు నాకు. అదియథార్థముగా తెలుస్తోంది. ఆనాడే నాకు Foot ball లో దెబ్బ తగిలి డాక్టరు సహాయము కావలసివచ్చెను. నామిత్రుడు Hospital కు తీసుకువెళ్ళెను. సాయంత్రము 5_30 కావచ్చుటచే ఆసుపత్రితెరచిలేదు. అందుచేత డాక్టరుగారి యింటికి వెళ్ళవలసివచ్చెను. మేముడాక్టరుగారి యిల్లు సమీపించేటప్పటికి నాకుఎక్కడనొప్పి అక్కడేమాయమయిపోయి నాశరీరమంతయు చులకన అయినది. యింతలో నామిత్రుడు ఏమిరా కాలునొప్పి ఏమయినది. అదేంటి అలానిర్ఘాంతపోయి చూస్తున్నావు. అని అడిగితే "అదిగోరా ముక్కరా అన్నాను, తిరిగిచూసేటప్పటికేముంది! ఎక్కడలేనివెర్రి వాడికేపుట్టింది. మేము యిదివరకు _ ఎవరిగురించి వెతకుచుంటిమో _ ఆపిల్ల; ఆజట్కాలోపిల్ల _ అది _ మాకండ్లకు మెరుపుతీగెలాగున కనిపించి మాయమయింది. అప్పటినుంచి మొదలు మోహన్‌కు కూడదాన్ని ఏలాగైనా ఒకచూపు చూడామని ఆశపుట్టింది. ఆరోజుమొదలు నాకు మోహన్‌కు మనస్పర్థలు తగిలినవి.

ఆముక్కకోసమే యిప్పుడు పడేదేవులాట లస్కీని, ఆరోజుమొదలు నేను కాలేజీకి వెళ్ళేటప్పుడు వచ్చేటప్పుడు దగ్గరదార్లు ఉన్నప్పటికి ఆవీధంటే వచ్చేవాణ్ణి నేనువచ్చేముందు వెళ్ళేముందు ఆపిల్లఏ Newspaper రోపట్టుకొని వీధిలో చదువుకొంటున్నట్టు నటిస్తూండేది. దాన్నిబట్టి యీమొగవానికి ఎంతఅయితే దాన్ని చూడాలని ఉం

టుందో ఆఆడమనిషికి కూడా మనలను చూడాలని ఉంటుందికాబోలు అనుకొనేవాణ్ణి, కాని దానికి Plan వెయ్యడం సలాగుఅనిపించేది. యిప్పటివరకు నేను మంచివాణ్ణేఅని నలుగురు అంటున్నారు. యిప్పుడేమైనా చిల్లరఅల్లరుచేస్తే ఎక్కడ బయటపడిపోతానో అనిచెప్పి యింకా జంకుగానే ఉండేది.

నాఅదృష్టవశాత్తు ఆయింటిప్రక్క ఒక వీధికొట్టు ఖాళీఅగుటచే అందులో ప్రవేశించితిని. వాళ్ళయింటికికూడ ఒక వీధికొట్టుయున్నది. అవీధికొట్టులోనే నాముక్కయున్నది. ఆపిల్లతండ్రికి తాలూకా కచేరీలో గుమస్తాగిరియున్నది. ఆయనపేరు సుందర్రావు. పేరుకుతగ్గట్టే ఆయన చాలా అందమైనవాడు మంచివాడు ఎవరయినా చదువుకొనేపిల్లవాడుఅంటే ప్రాణంపెడ్తాడు. సాయంకాలము మాత్రం ఆయనకు ఏమి కనుతోచక నన్ను పిలచి చదరంగము వేస్తూండేవాడు. మేము చదరంగము ఆడుకొనేంతసేపు అపిల్ల నిమిష నిమిషానికి కాఫీయిచ్చుటకో ఏదో మిషమీద వస్తుండేది. ఆచదరంగము ఆడినంతసేపు ఏఎత్తు వేస్తే ఆపిల్లమన వలలో చిక్కుతుందిరా ? అని అనుకొనేవాణ్ణి, ఈఆలోచనలోమునిగిపోయి రోజూ ఆట ఓడిపోయేవాణ్ణి. దాన్నుంచి ఆయనకు మరీనరదాపుట్టేది. ఎందుచేతంటే మరి ఎవరితోనైనా ఆడితే ఓడిపోతానేమోఅని దాన్నుంచి వారికి నాకు జోస్తీ ఎచ్చయిపోయినది. ఎరవుకికలేకుండా వాళ్ళింటికి తరుచు నేను వెళ్ళడము జరుగుతూ ఉండేది. కాని ఆపిల్లమాత్రము నాకొట్టులోకి వచ్చుటకు రెండు సంవత్సరములయి పెద్దమనిషియగుటచే ఆపిల్ల తల్లిదండ్రులు బయటికి రానీయుటలేదు. అందుచేత నాకొట్టులోకి వచ్చుటకు వీలుపడేదికాదు. వాళ్ళకొట్టుకి నాకొట్టుకి ఒక గోడయేఅడ్డు నాకు రాత్రిళ్ళు ఆగోడ పడిపోయి మరల పగలు యథావిధిగాఆగోడఉంటే బాగుండునని తోచించేది. రాత్రినిద్దురపట్టదు, పగలు చదువుజరుగదు యిట్లుండి నాఅవస్త ఒక్కొక్క క్షణములోఅటువంటి అవస్త పగవాడికైనా వద్దురా బాబూ అనుకొనేవాణ్ని.

నాడు శనివారము నాలుగు గంటలుఅయినది ప్రత్యక్షభగవానుడు శాంతితేజముతో పశ్చిమాకాశమును భూమిపై సంచరించుచుండెను. పూపొదరిండ్లపై నుండి చల్లని పిల్లవాయువులు వీచుచు ప్రాణికి "హాయి" గూర్చుచుండెను అట్టి తరికాళ్లకు-బూట్సుకండ్లకు చలువజోడు, ఫ్రెంచికటింగు, ఉంగరాలజుట్టు, ఎగదువ్వడము క్రాపింగు, ఫుల్‌సూటుతోవచ్చి సుందర్రావుగారి యింటిసావిట్లో గూర్చున్నాను. యింతలో ఆముక్క నవనాగరికపద్ధతిగా, వాలుజడ, నవ్వుతోకడిగినముఖముపై అచ్చటచ్చట ఫేసుపౌడరు మచ్చలు, నొష్టను గులాబీపువ్వును ధిక్కరించు చుక్కబొట్టు, పయిటకు రోల్డుగోల్డుబ్రోచీ, సినిమాకట్ జాకెట్టు, బనారసు చీరె, మెడయందు వాచీగొలుసుతో ఫలహారపళ్ళెము పట్టుకొని నాముందుపెట్టి "పుచ్చుకోండి టీతెస్తాను," అనిగిర్రునతిరిగి లోనికివెళ్ళి టీకెటిల్ తెచ్చి టేబిలుమీదపెట్టి తలుపు ఓరగిలజారవేసి. చూపులు నామీదనే ప్రసరించుచు—

"పుచ్చుకోండి-మరేంభయంలేదు. మేముఏమి యివ్వగలము మీకు"

"అడిగకరుస్తుందనికాదు, నేనుయిప్పుడే త్రాగివచ్చేను,"

"త్రాగితేనేమండి ? అబ్బ--మీకెంతమొహమాటమండీ_పుచ్చుకోండురు,"

"మీనాన్నగారు లేరాయేమిటి?"

“లేరంగీ” కాకినాడ Litigations గురించి వెళ్ళేరు,”

“అయితే ఎప్పుడు Return అవుతారు”

“బహుశా Tomorrow రావాలి”

“అందుకా యీ హుషారు”

“హుషారుకేముందండీ—మామూలేగా!”

“ఇవాళ చదరంగం లేదన్న మాటే.”

“మీకేమండీ-మగవారు-ఎలాగపడితే అలాగే తోస్తుంది-మాకు తో చ్యడమే కష్టం.-”

“మీదగ్గర ఏమైనా పత్రికలుంటే యివ్వుడు.”

“అయితే నాదగ్గర July నెలజాణయున్నది, అదిచాలాబాగున్నది.”

సాయంకాలము పైరునుంచి వచ్చేక యిస్తా.”

యింతలో “అమ్మాయీ?” ఆ అబ్బాయికి యీచీటీయిచ్చి ఆసుపత్రినుంచి మందుతెచ్చిపెట్టమనమ్మా, చాలాబాధగాయుంది,” అనివాళ్ళఅమ్మఅన్నది.

“ఏమండీ, యీచీటీపట్టుకువెళ్లి మాఅమ్మకు కాస్తమందు తెద్దురు.”

అలాగేఅనిచెప్పి చీటీతీసుకొని దారిలో చూసేసరికి చీటీలోచీటి యున్నది. అందుయిట్లు ఉన్నది.

ప్రియా,

నేనుఆనాడు మిమ్ముజట్కాలోంచి చూచినది మొదలు నాపంచప్రాణములు మీమీదనేయున్నవి. ఎట్లుకలియుదునో యని గొప్పవిచారముతో కాలము గడుపుచుంటిని, అట్టివిచారము నేటితో పోయినది. కావునయీచీటీ చూచిన మరుక్షణమునే నాకోరికనెరవేర్చి ధన్యురాలిగా చేసెదరని నమ్ముచున్నాను.

ఇట్లు.

“మీప్రియ శ్రేయాభిలాషి.”

ఆచీటీచూచిన తక్షణంనాకు ఎక్కడలేనిధురుకు దనముపుట్టి మందుతెచ్చియిచ్చినాను. నాటికి పైరుమీని ఆఉత్తరమునకు అంగీకార పూర్వముగా ఉత్తరమువ్రాస్తూ నెలజాణపుస్తకములో పెట్టియిచ్చితిని. అప్పటినుంచి నేను “స్వాతివానకు ముత్యపుచిప్పలు” ఎట్లువేచియుండునో ఆవిధముగ అంధకారముకొరకు ఆతృతతోనుంటిని.

రాత్రి పదిగంటలు అవుచున్నది. నేనుబయలుదేరుటకు సిద్ధముఅయినాను. కాని నాఅంతరాత్మమాత్రము నెను కంజ వేయుచున్నది. కాని కామము మహాచెడ్డది. దానికి లొంగిపోయి ఎట్లనో వారిగుమ్మములో ప్రవేశించి తలుపుతట్టితిని, వెంటనేనాప్రేయసి, నాఅనంగ ముద్దుబంగుమ్మ నాకొరకై నిరీక్షించుచు, నాదరిచేరి సరససల్లాపములతో ప్రక్కచేరితిమి. నేనుఏంచాసానో—పుట్టినతరువాత అంతఆనందం ఎప్పుడైనా అనుభవించేనా అనిపించింది. మాయిద్దరిమోహం ఎక్కువైంది. తరువాతమేమిద్దరం ఒకరిముఖము ఒకరము ఒక్కక్షణం చూచుకోలేకపోయేం. ఎప్పుడూ రాత్రిగానే పగలు లేకుండాఉంటే బాగుండునని అనిపించింది. ఆరాత్రిమేము అనుకొన్న మాటలు — నేనుఅనుభవించేసుఖము నేనుచేసేపని — మహాభోగ్య మనిపించేయి. తెల్ల, తెల్లవారుచున్నది. మాజోడి విజ్జోడు అయిపోయి ఎవరికొట్లో వారున్నాము.

సశేషము.